Read India
An Imprint of Pratham Books

# బజారుకు వెళ్ళడం

రుక్మిణి బెనర్జి
రిజుతా ఘాటె
సంతోష్ పుజారి



Original Story (*Marathi*) Baazaar
by Meera Tendolkar
© Pratham Books 2004
Second Telugu Edition: 2009

Illustrations: Rijuta Ghate & Santosh Pujari
Telugu Translation: P. Santha Devi

ISBN: 81-8263-553-5

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th 'C' Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi, Bangalore 560 043
✆ 080-25429726 / 27 / 28

Regional Offices:
Mumbai ✆ 022-65162526,
New Delhi ✆ 011-65684113

Typesetting and Layout by: Trimiti Services

Printed by: XXXXXXXl

Published by PRATHAM BOOKS
www.prathambooks.org

The development of this book was sponsored by
Dubai Creek Round Table, Dubai, U.A.E.



Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# బజారుకు వెళ్ళడం


రచన

రుక్మిణి బెనర్జీ

చిత్రములు

రిజుతా ఘాటె

సంతోష్ పుజారి

అనువాదం

పి. శాంతాదేవి

మా అమ్మ నన్ను బజారుకి తీసుకుని వెళుతుంది.

అక్కడ చాలా దుకాణాలుంటాయి.

చాలామంది మనుష్యులు ఉంటారు.

కొంతమంది కొంటారు.కొంతమంది ఊరికే చూస్తుంటారు.

మరి మా అమ్మ ఏం చేస్తుంది?



चंद्रकला
शर्टींग्स सुटींग्स
जगन
चप्पल मार्ट
नरेश
स्टील्स
NEW

మేం మొదట పచారీల దుకాణానికి వెళ్ళాం.

అమ్మ అక్కడ గోధుమలు, బియ్యం, పంచదార, పప్పులు కొంది.

మేము సంచులు మొయ్యనక్కరలేదు.

దుకాణదారు వాటిని ఇంటికి పంపిస్తాడు.


10%
नया
RIN

తరువాత అమ్మ కూరగాయల దుకాణం దగ్గర ఆగింది.

“నువ్వు కూరగాయలు కొంటావా?”

అని నేను అమ్మని అడిగాను.

“లేదు, అంది అమ్మ.”

ఇంతలో అంగడిలోకూర్చున్న ఆమె మమ్మల్ని పిలిచింది.

“రండి, కొనండి, కూరగాయలు తాజాగా ఉన్నాయి” అంది.



ఇదేంటి? అమ్మ ఇక్కడ ఎందుకు ఆగింది?

ఓహో! ఇది నూనె దుకాణం.

దుకాణం అంతా నూనె వాసనలతో నిండిపోయింది.

అమ్మ దుకాణదారుతో ఫిర్యాదు చేసేలాగ అంది.

"నూనె ధరలు చాలా హెచ్చుగా ఉన్నాయి."

దుకాణదారు చాలా చారించాడు.


रसिका
शुद्ध
खोबरेल तेल
राई तेल
शेंग दाणा तेल
पाम तेल
OILDEPOT

మేము చేపల బజారుకి చేరుకున్నాం.


కొందరికి చేపల వాసన నచ్చదు.

కాని, నాకు చేపలంటే చాలా ఇష్టం.

ఆ చేపలమ్మే ఆడవాళ్ళు వేసుకునే బట్టలు చూడండి.

ఎంత బాగు న్నాయో! ఆ లావుపాటి పిల్లుల్ని చూసారా?


అ అక్కడ కూర్చుని చేపలు తిని లావెక్కుతాయి.



మేం పాల దుకాణం దగ్గర ఆగాం.
అమ్మ అక్కడ నెయ్యి, పనీరు కొంది.
ˊ ళ్ళు ఐస్ క్రీం ఎందుకు అమ్మరు?
నాకు ఐస్ క్రీం అంటే చాలా ఇష్టం.
అమ్మ నాకు  ఐస్ క్రీం ఇస్తుందంటారా?



दूध
ताजा-14
थंडा -7
MILK-

"నువ్వు గిన్నెలు కొంటావా?"
అని నేను అమ్మని అడిగాను.
ఆ దుకాణంలో ఎవరూ లేరు.
పెళ్ళిళ్ళు, పండుగలు అయినప్పుడు జనం గిన్నెలు,
ముంతలు అవన్నీ కొంటారు.



स्टीळ वर्क

"ఆగాగు! ఈదుకాణంలోనికి వెళ్ళకు."
నేను అరిచాను.
అమ్మకి బట్టల దుకాణం అంటే చాలా ఇష్టం.
బట్టల్ని పట్టుకు చూడడం అమ్మకు చాలా ఇష్టం.
దుకాణదారు ఆమెకు చాలా చీరలు  చూపించాడు.
కాని, ఆమె ఒక్కటి కూడ కొనలేదు.



"నాకు కావలసినది ఇదే!"
అదే బొమ్మల దుకాణం.
ఎలుగుబంటి ఎంత పెద్దదో!
నాకీ స్కూటరు బొమ్మ కావాలి.
ఈ ట్రక్కు బొమ్మాకావాలి.
"నేనూరికే చూసి ముట్టుకుంటానమ్మా!
ఈరోజు నేను బొమ్మ కొనమని అడగను!
నాపుట్టిన రోజునాడు కొనుక్కుంటాను"
అని అమ్మను అడిగాను.





राई तेल
शेंग दाणा तेल
पाम तेल



My name is Swati and one day I'll be a good teacher like all my favourite teachers. I enjoy wearing new clothes and dancing to film songs also. I'd love to learn to use the computer.
Thank you for buying this book. My friends and I will get to read many more books in our library because you bought this book.



**Meera Tendolkar** has had a long association with the non-governmental organisation, Pratham. She enjoys working with children and likes to write for them.



**Rijuta Ghate** is a graduate of Sir JJ Institute of Applied Arts, Mumbai with a specialization in illustration. She is fond of cartoons, animation and illustrating for children's books. She has worked with animation film 'Hanuman' and other animation projects. She has illustrated many books and worked for NGOs such as Pratham.
**Santosh Pujari** likes illustrating children's books and have worked with NGO, Pratham.

పిల్లలు వాళ్ళ అనుభవాలను ఇతరులతో పంచుకోవాలనుకుంటారు. "బజారుకు వెళ్ళడం" కథ, ఆ అనుభవాల్లో ఎంత ఆనందం ఉందో చూపిస్తుంది.

**ఈ క్రమణికలో మరికొన్ని పుస్తకాలు**

| | |
|---|---|
| మా బాలవాడి | పుస్తకం కొనుక్కోవాలని |
| పెళ్ళికి ప్రయాణం | ఇంటికి వెళ్ళడం |

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

**PRATHAM BOOKS**

అతి తక్కువ ధరలలో అత్యంత  లువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

Age Group : 3-6 Years
Bazaruki Velladam (Telugu)
Rs. 15.00

ISBN 81-8263-553-5
9788182635531